నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 10, మే 2024 పేజీలు: 04



# ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కాలంబ

- తెలంగాణ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సినిత రావు కలిసి భువనగిరి పార్లమెంట్ నారీ న్యాయ్ సమ్మేళన్ కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝూన్సి రాజేందర్ రెడ్డి

భువనగిరి, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 09:

పట్టణంలోని ఏస్ఆర్ కన్వెన్షన్లో భువనగిరి పార్లమెంట్ పరిధిలో నారీ న్యాయ్ సమ్మేళన్ కార్యక్రమం లో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝూన్సి రాజేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల మహిళ అధ్యక్షురాళ్లు, మండల అధ్యక్షురాళ్లు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.





# మాటేడులో జోరుగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 09:

మండలం కేంద్రంలోని బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సముద్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెల్లి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రతి మహిళకు ప్రతినెల రూపాయలు 2500 రైతుకు, కౌలు రైతుకు మిగతా 2లో..



# తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

(నేటి ఫోకస్‌న్యూస్), తొర్రూర్-మే 09:

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు వేదికైనా మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా కొనసాగింది. గురువారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు గైర్హాజరయ్యారు. పలువురు ఆలస్యంగా హాజరయ్యారు. ఎంపీటీసీలు సమావేశంపై ఆసక్తి చూపకపోగా కేవలం సంతకాలకే పరిమితమయ్యారు. వివిధ శాఖలపై నివేదికలు సమర్పించేందుకు సంబంధిత అధికారులు గైర్హాజరయ్యారు. సమస్యలను లెవనెత్తి పరిష్కారించు కోవాల్సిన భాద్యత ప్రజా ప్రతినిధులపై ఉంది. ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ సర్వసభ్య సమావేశానికి పలువురు అధికారులు గైర్హాజరయ్యారు. దీంతో కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి. ప్రజాసమస్యలపై చర్చించేందుకు కూడా సమావేశాలకు రాకపోవడం ఏమిటోనని హాజరైన తోటి ప్రజా మిగతా 2లో..








# మాటేడులో జోరుగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

(మొదటిపేజీ తరువాయి..)

ఎకరానికి 15000 రూపాయలు చేయూత పెన్షన్ 4000 రూపాయలు ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ స్కూలు ప్రతి ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయలు తులం బంగారం ఇలాంటి అమలు కాని దొంగ హామీలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలంటే బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమ నాయకుడు మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎస్సి చైర్మన్ కలవకొలను జనార్ధన్ రాజు మాజీ ఉపసర్పంచ్ పినాకపాణి గారు విద్యా కమిటీ చైర్మన్లు మహంకాళి దేవేందర్ వల్లపుసాయిలు రైతు కోఆర్డినేటర్ తాళ్ల బుచ్చయ్య, సోషల్ మీడియా మహంకాళి రామచందర్, ఎర్ర ఉపేందర్ పార్టీ ముఖ్య నాయకులు నల్లమాస వెంకటేశ్వర్లు, లింగాల వెంకన్న, సమ్మయ్య, మహంకాళి వెంకన్న మహేందర్ సందీప్ ఐలయ్య అజయ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

(మొదటిపేజీ తరువాయి..)

ప్రతినిధులు, అధికారులు చర్చించుకున్నారు.

మండల సర్వసభ్య సమావేశంపై ప్రజాప్రతినిధులకు అధికారులు సకాలంలో సమాచారం అందించలేదని, వారంలో తిరిగి సర్వసభ్య సమావేశం నిర్వహించాలని వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి డిమాండ్ చేశారు. గతంలో జరిగిన పనులపై సమీక్ష నిర్వహించి సమావేశాన్ని ముగించారు. హాజరు కాని అధికారులపై ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ఎంపీడీవో సిలార్ సాహెబ్ తెలిపారు. సర్పంచుల పదవీకాలం ముగిసినందున ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు పారిశుద్ధ్యం త్రాగునీరు వీధి దీపాలకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందేలా అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గౌస్, ఎంపీటీసీలు డొనుక ఉప్పలయ్య, ముద్దం విక్రం రెడ్డి, ధర్మారపు కిరణ్, పల్లె దేవమ్మ, కుంభం సుకన్య రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అంకూస్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మల్లు రవిని గెలిపించుకుందాం

### ఇంటింటి ప్రచారంలో జోష్ పెంచిన మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాసగౌడ్

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని మాజీ మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని 31, 32వ వార్డుల్లో ప్రచార ఉధృతిని వేగవంతం చేశారు. డప్పు చప్పులతో వీధుల గుండా తిరుగుతూ ఇంటింటికి ఆరు గ్యారెంటీ పథకాల బ్రోచర్ ను అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారెంటీ పథకాలతోపాటు మరిన్ని సంక్షేమ పథకాలను పేదలకు అందించడమే కాంగ్రెస్ పార్టీ ఉద్దేశం అని చెప్పారు. ఈనెల 13న సీరియల్ నెంబర్ 4 పై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చంద్రపాల్ రెడ్డి, పూజారి వెంకటస్వామి,గాంధీ, పిట్టల శ్రీను, బజార్, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# యాదవులను గుండెల్లో పెట్టుకొని సాదుకుంటా..

- యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

యాదవులను నా గుండెల్లో పెట్టుకొని సాదుకుంటానని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన యాదవ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో యాదవులు తనను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించడంలో ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. అదే తరహాలోనే కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి యాదవులంతా మద్దతు పలికి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. యాదవులు నీతి నిజాయితీకి మారుపేరు అని అలాంటి వారిని నమ్మితే ప్రాణమైనా ఇస్తారని అలాగే బిజెపి, బిఆర్ఎస్ నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మకుండా కాంగ్రెస్ గుర్తుపై గంప గుర్తుగా ఓట్లు వేయాలని సూచించారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చెవ్వ మోహన్ కుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్, గొర్రెల కాపరుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి కిరణ్ యాదవ్, కౌన్సిలర్లు ఎల్ఐసి కృష్ణా యాదవ్, నక్క రాములు యాదవ్, లక్ష్మీ రవి యాదవ్, జంపన్న యాదవ్, శరవంద, ప్రముఖ వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## సానియాకు చిన్నన్న చిరు సత్కారం

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:
పట్టుదలతో చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానం పొందాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ఆకాంక్షించారు. వనపర్తి పట్టణానికి చెందిన సానియా ఇంటర్ ఒకేషనల్ సెకండ్ ఇయర్ లో 960 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా సానియా అనే విద్యార్థినిని గురువారం తన నివాస గృహంలో శాలువా, బొకేతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రద్ధతో చదువుకొని ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సయ్యద్ అక్తర్, ఎండి.బాబా, కిరణ్ కుమార్, బి.కృష్ణ, నందిమల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## తేనెటీగల దాడిలో యువకుడు మృతి

◆ ప్రాణాన్ని కాపాడుకునేందుకు పరిగెత్తుతూ హార్ట్ ఎటాక్

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)- చారకొండ వెంకటేష్ మే 9:
తన వ్యవసాయ పొలంలో ట్రాక్టర్ తో చదును చేస్తూ వ్యవసాయని శుద్ధి చేస్తున్న క్రమంలో ఒక్కసారి తేనెటీగలు దాడి చేయడంతో ఆ నవ యువకుడు తేనెటీగల దాడికి భలే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామానికి చెందిన 22 సంవత్సరాల యువకుడు తినెటీగల దాడికి బలై మృతి చెందాడు. అందుకు సంబంధించిన కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం.... గురువారం తమ సొంత వ్యవసాయ పొలంలో విస్లావత్ తారక్ (22) అనే యువకుడు ట్రాక్టర్ ద్వారా భూమిని చదును చేస్తుండగా ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేయడంతో వాటి నుండి రక్షించుకునేందుకు కేకలు వేస్తూ కొంత దూరం పరుగులు తీశాడని చుట్టుపక్కల వారు తెలిపారు. ప్రాణాన్ని రక్షించుకునేందుకు పరిగెడుతున్న సమయంలో స్పృహ తప్పి ఊపిరాడక పడిపోయాడని బంధువులు తెలిపారు. ప్రైవేటు వాహనం ద్వారా అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతిచెందాడని కుటుంబ సభ్యులు వాపోయారు. తధానంతరం ఆసుపత్రిలో పరిశీలించిన వైద్యులు టీ గల భారీ నుండి రక్షించుకునేందుకు పరిగెత్తిన తారక్ కు హార్ట్ ఎటాక్ రావడం వల్ల మృతి చెందడం జరిగిందని వైద్యులు తెలిపారన్నారు. దీంతో కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# రాజ్యాంగ రక్షణకు సైనికుల్లా పోరాడాలి

## పరకాల ప్రభాకర్, రాజకీయ విశ్లేషకులు







మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 09:
రాజ్యాంగ పీఠికలో ఉన్న అంశాలు ఏ ఒక్కటి కూడా ప్రస్తుతం అమలు కావడం లేదని ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడు కోవడం కోసం దేశ ప్రజలు గొంతెత్తి నినదించ వలసిన అవసరం ఉందని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్ అన్నారు. గురువారం స్థానిక మిర్యాలగూడ లోని ఐ.ఎం.ఎ హాల్ రామచంద్ర గూడలో జన విజ్ఞాన వేదిక నాయకులు డా.ముప్వా రామారావు అధ్యక్షతన పదేళ్ల కేంద్ర పాలనలో ప్రజా జీవితం దేశ భవిష్యత్తు అనే అంశం పైన టీ.పీ జే.ఏ.సి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యక్తులుగా రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్, రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరకాల ప్రభాకర్ మాట్లాడుతూ రాజ్యాంగ మౌలిక సూత్రాలకు లోబడి పరిపాలించవలసిన పాలకులు ప్రజాస్వామ్యానికి అతీతంగా పాలిస్తున్న అంశాన్ని ప్రజలు గమనించాలని కోరారు. డాక్టర్ ముప్వా రామారావు మాట్లాడుతూ దేశానికి రాజ్యాంగమే ఐకాన్ అని ప్రతి ఒక్కరు రాజ్యాంగ సూత్రాల కట్టుబడి ఉండాలని అన్నారు. మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, టి.పి జాక్ నాయకులు రవీందర్ లు మాట్లాడుతూ దేశంలో పేదరికం నిరుద్యోగం ఆదాయ సమానతల రూపొందించవలసిన పాలకులు ఆదాయ అసమానతలు పెంచే కార్యక్రమాలను చేయటము సరైనది కాదు అన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు డాక్టర్ రాజు, బీసం రామయ్య, వేనేపల్లి పాండురంగారావు, జ్వాల వెంకటేశ్వర్లు, సి.పి.యమ్ నాయకులు డబ్బికార్ మల్లేష్, రావి నాయక్, జన విజ్ఞాన వేదిక నాయకులు కొండల్ రెడ్డి, సుదర్శన్, మౌసమ్ హుస్సేన్, బ్రహ్మానంద రెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 09:
మండల పరిధిలోని కర్కాల గ్రామం వద్ద టాటా ఏసీ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 12 క్వింటాల పిడిఎస్ బియ్యం సంఘటన వెలుగులోకి వచ్చింది. దీంతో పక్కా సమాచారం అందుకున్న తొర్రూర్ పోలీసులు కర్కాల గ్రామం వద్ద టాటా ఏసీ వెహికల్ ను తనిఖీ చేయగా 12 క్వింటాల పిడిఎస్ బియ్యం లభించడంతో ఆ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మాడోత్ ప్రవీణ్ తండ్రి బద్య నివాసం తుర్కపల్లి, కేదావత్ రమేష్ నివాసం ఆలేరు కు చెందినవారిగా గా గుర్తించి ఇరువురు పై కేసు నమోదు చేసినట్టు తొర్రూర్ ఎస్ఐ కూచిపూడి జగదీష్ తెలిపారు.

## మల్లు రవిని అధిక మెజారిటీతో గెలిపిద్దాం

◆ పెద్దమందడి మండలంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి సుడిగాలి పర్యటన

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):
నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి ప్రతి ఒక్కరూ ఓట్లు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే మెగా రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పెద్దమందడి మండలంలోని పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి కార్నర్ మీటింగ్ లో ఓటర్లను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారెంటీలు అమలు చేసిందని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి ప్రతి ఒక్కరూ ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



## యాపర్లలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):
పెబ్బేరు మండలం యాపర్లలో గురువారం కాంగ్రెస్ నాయకులు జోరుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఇంటింటి ప్రచారంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ లపై ఓటర్లకు అవగాహన కల్పించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గువ్వల శ్యామ్, గొల్ల భీముడు, గొల్ల బాలస్వామి, మాజీ ఎంపీటీసీ రవి కుమార్ యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్ కుమార్ , ఖాజా, నేతుల మన్యం తదితరులు పాల్గొన్నారు.







# నా గెలుపు ముదిరాజుల అభివృద్ధికి మలుపు

## ముదిరాజుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు,వద్దిరాజు రవిచంద్ర

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, ఖమ్మం బ్యూరో మే 09:**

తనను గెలిపించి, పార్లమెంట్ కు పంపిస్తే ముదిరాజుల అభివృద్ధి కి కృషి చేస్తానని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు.ఖమ్మంలోని కోణార్క్ హెూటల్ లో కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత ఆధ్వర్యంలో ముదిరాజులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం లో నామ నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. తనకు ముదిరాజులతో బీసీ సోదరులతో మంచి అనుబంధం ఉందని చెప్పారు. తాను గెలిచిన తర్వాత వారి సమస్యలపై పార్లమెంట్ లో ప్రస్తావిస్తానని చెప్పారు.కేసీఆర్ బీసీ ల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని, జిల్లాకు చెందిన బీసీ వద్దిరాజు రవిచంద్రను రెండో సారి రాజ్యసభకు పంపించిన ఘనత కేసీఆర్ ది అన్నారు.ఇంకా ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ,ఎమ్మెల్సీ తాతా మధు,ముదిరాజ్ సంఘం నాయకులు డాక్టర్ కిషోర్ బాబు, పిట్టల నాగేశ్వరరావు, ఇతర ప్రముఖులు , కులం నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్ చేస్తూ నామ, కమల్ రాజు ఎన్నికల ప్రచారం



- టీవీఎం పాఠశాల ఆవరణలో వాకర్స్‌ను కలిశారు
- అంబారుపేటలోని కొలగాని టౌన్ షిప్‌లో కలయిక వాకర్స్ క్లబ్ సభ్యులను కలిశారు
- ట్యాంక్ బండ్‌పై స్విమ్మర్స్ క్లబ్ సభ్యులను కలిశారు



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, మధిర మే 09:**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయాల్లో ఉంటూ ప్రజాసేవ లో ఉన్నానని తెలిపారు అలానే తన తండ్రి పేరుతో నామ ముత్తయ్య ట్రస్ట్ పేరుతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని,పార్లమెంట్ లో మాట్లాడే అవకాశం వచ్చిన ప్రతి సారి సమస్యలను లేవనెత్తి వాటి పరిష్కారానికి కృషి చేశా అన్నారు. పార్లమెంట్ లో మీ గొంతును వినిపించే నాకు మరో అవకాశం ఇవ్వాలని కారు గుర్తు పై ఓటేసి ఆశీర్వదించాలని కోరారు.

# బీఆర్ఎస్‌కి మద్దతుగా బీఆర్‌టీయూ ఏకగ్రీవ తీర్మానం

- ఉచిత బస్సు పథకంతో ఆటోకార్మికులకు ఉరితాడు వేసిన కాంగ్రెస్ పార్టీ
- ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించాలని
- ఆటో కార్మికులకు రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య పిలుపు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:**

ఎస్.వి.కె. సుందరయ్య విజ్ఞాన కేంద్రం, భాగ్లింగంపల్లి, హైదరాబాద్లో బి.ఆర్.టి.యు ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య అధ్యక్షతన తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈ సమావేశము నిర్వహించి ఆటో కార్మికులను కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తరువాత ఉచిత బస్సు పథకం తో ఆటో కార్మికుల నడ్డి విరిచారు. ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడి రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు మా గురించి ఎక్కడా స్పందించక పోగా ఎం.పి. ఎలక్షన్లలో బహిరంగ సభలలో ఉచిత బస్సుని పథకాన్ని ఇలాగే కొనసాగిస్తా. ఎవరు వస్తారో వారిని తొక్కించుకుపోతా అని అవహేళనగా మాట్లాడినారు. కావున ఈ సమావేశం ద్వారా మేము దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాము. తేది. 08-05-2024న ఆంధ్రజ్యోతి, తొలి వెలుగు మెయిన్ ఎడిషన్లో ఆటో కార్మికులకు సంవత్సరానికి రు. 12వేల రూపాయల పథకాన్ని అమలు చేస్తామని అధికారికంగా ప్రకటించడం జరిగింది. కానీ మేము నెలకి రు. 15వేల రూపాయాలు ఇవ్వాలి అని డిమాండ్ చేశాము. ఇప్పటికీ దానిని పట్టించుకోలేదు. ఇది మరో సారి ఆటో డ్రైవర్లను మోసం చేయడమే ఈ పార్లమెంట్ ఎలక్షన్లలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించాలని అదేవిధంగా బి.జెపి. ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలో తొక్కి ఆటో డ్రైవర్ల సమస్యలను పట్టించుకోకుండా మోసపూరిత హామీలు ఇచ్చి ఆటో డ్రైవర్లను మరొకసారి మోసగిస్తున్నారని ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య తెలియజేశారు బిజెపి పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు గత ప్రభుత్వం బి.ఆర్. యస్ పార్టీ ఆటో కార్మికులకు అన్ని విధాలుగా సహకరించింది కాబట్టి ఎం.పి. ఎలక్షన్లలో బి.ఆర్. యస్. అభ్యర్థులకు మద్దతు తెలపాలని రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య ఈ రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా ప్రకటించడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలె నిరంజన్ ,శాతం రమేష్, యస్. రామకృష్ణ ,అహ్మద్, డి.శ్రీనివాస్ మారయ్య ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





# గుడుంబా స్థావరాలపై విస్తృత దాడులు

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 09:**

త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించు కొని ఎన్నికల కోడ్ వచ్చిన నేపథ్యంలో ఎన్ఫోర్స్మెంట్ వరంగ ల్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు, వరంగల్ ప్రొహిబి షన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఏఈస్ శ్రీనివాసరెడ్డి, సిఐ నాగేశ్వర రావు తొర్రూర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఎఈస్ ప్రవీ ణ్, డిటిఎఫ్ మహబూబాబాద్ సిఐ నీరజ హనుమకొండ,, వరంగల్ పట్టణ ఎక్సైజ్ స్టేషన్ అధికారులు సిబ్బందితో కలిసి పట్టణ కేంద్రంలోని అమర్ సింగ్ తండా భీముని తండా, దుబ్బ తండా, సార తండా, మంగలి తండా లలో 6 టీము లు దాడులు చేయగా 10 కేసులు నమోదైనట్లు ఐదుగురు నిందితులను అరెస్టు చేసి, 46 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని నాలుగు వేల తొమ్మిది వందల లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్టు తెలిపారు. అంతేకాకుండా 7.15 లీటర్ల బీరు బాటిల్లను, ఒక టీవీఎస్ ఎక్సెల్ వెహికల్ ను స్వాధీనం చేసుకొని ఐదుగురు నిందితులను తొర్రూరు తహసిల్దారు ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్, వరంగల్ హనుమకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు



# బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటించిన ఉప్పల్ ముస్లిం మైనార్టీ నాయకులు

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఉప్పల్ నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నాయకులు మద్దతు ప్రకటించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ హెూం శాఖ మంత్రి మహమ్మద్ అలీ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ఉప్పల్ నియోజకవర్గంలో ఉన్న ముస్లిం మైనార్టీ సోదరులు మద్దతు ప్రకటించినందుకు వారిని ఈ సందర్భంగా అభినందించారు మీకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలాగా కాపాడుకుంటామని వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి ముస్తాక్, జహంగీర్, పైయాజ్,సాలార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

**– కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చిన్నారెడ్డి**

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):

ఉమ్మడి గోపాల్ పేట మండలంలోని ఏదుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ఏదుల గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున ప్రజలు ఆయనకు బాణాసంచా కాల్చి స్వాగతం పలికారు. అనంతరం సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఎంపీ అభ్యర్థి మల్లు రవికి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారికి సూచించారు. కార్యక్రమంలో ఏఐపిసి రాష్ట్ర కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్య రెడ్డి డిసీసీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ ఉంద్రాది గణేష్ గౌడ్ జిల్లెల ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చెన్నూరులో చిన్నన్న ఇంటింటి ప్రచారం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి గురువారం గోపాల్ పేట మండలం చెన్నూరులో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారెంటీలు అమలు చేశామని రాబోయే రోజుల్లో ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి తీరతామని చెప్పారు. మల్లు రవికి ప్రతి ఒక్కరు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐపిసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి,డిసిసి అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు గుంద్రాతి గణేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి రాగి వేణు, నాయకులు కోళ్ల వెంకటేష్, చెన్న రాములు, వెంకటేష్, ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## హాజ్ యాత్రికుడికి ఘన సన్మానం

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):

వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, హిందీ పండిట్ విద్యాలయ అధిపతి దివంగత యాసిన్ తనయుడు ఎం.కె.సైఫుద్దీన్ (హకీం) ఈనెల 13న హాజ్ యాత్రకు బయలుదేరుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి గురువారం ఆయన ఇంటికి వెల్లి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అల్లాహ్ ఆశీస్సులతో యాత్ర విజయవంతం చేసుకుని రావాలని ఆకాంక్షించారు. అలాగే అల్లాహ్ ఆశీస్సులతో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ఎంపీగా గెలిచి కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యేలా అల్లాహ్ ప్రార్థించాలని ఆయనకు సూచించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి. కృష్ణ, కళాధరాచారి సయ్యద్ అక్తర్, నందిమల్ల గణేష్, ఖమర్ రహమాన్, సలీం తదితరులు పాల్గొన్నారు.








# మల్కాజ్గిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

- ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందుమూల పరమేశ్వర్ రెడ్డి
- మల్కాజ్గిరిలో పట్నం సునీత మహేందర్ రెడ్డిదే గెలుపు
- నాచారం కాంగ్రెస్ పార్టీ 6వ డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్

నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:

ఉప్పల్ ఇన్చార్జి మందుమూల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా నాచారం డివిజన్ పరిధిలో నాచారం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నాచారం ఎక్స్ రోడ్ నుండి మొదలైన పాదయాత్ర బాబా నగర్, హనుమాన్ నగర్, ఎర్రకుంట, పాత నాచారం, శ్రీరామ్ నగర్ కాలనీ, అంబేద్కర్ నగర్, ఎరుకలబస్తీలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ మందమూల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో మల్కాజ్గిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, భూత్ ఇంచార్జి బూత్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.






# మల్కాజ్గిరి పార్లమెంట్ అభివృద్ధి కావాలంటే లక్ష్మారెడ్డి గెలవాలి

- బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్న రామంతపూర్ వాసులు
- రామంతాపూర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎండి ముస్తాక్

నేటి ఫోకస్ న్యూస్, రామంతపూర్:

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు రామంతపూర్‌లోని పలు కాలనీలలో రామంతపూర్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు ఎండి ముస్తాక్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఆకాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు మల్కాజ్గిరి పార్లమెంట్ అభివృద్ధి కావాలంటే రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కాలనీ వాసులందరినీ కోరారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు శ్రీకాంత్ గౌడ్ ,సిహెచ్ వెంకటేష్, మధు గౌడ్, రవి, రబ్బాని సిద్ధిక్, బాబురావు, సతీష్ పాండు ,రియాజ్, హనీఫ్, రిజ్వాన్ ,జ్యోతి, నవనీత ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# యాస్మిన్ పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం

- మధిర పట్టణ టు వీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర మే 09:

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో మధిర పట్టణ టు వీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మీరా బైక్ మెకానిక్ అధినేత నాగుల్ మీరా గౌసియా కుమార్తె యాస్మిన్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన మీరా కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు యాస్మిన్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో అధ్యక్షులు సాంబిరెడ్డి కోశాధికారి మీరా సెక్రెటరీ శ్రీనివాస్ చారి గౌరవ అధ్యక్షులు సుకుర్ గాఫూర పాల్గొన్నారు.మధిర రెస్క్యూ టీం.

**– ఆదరణ సేవ ఫౌండేషన్**

**9963115303 నిస్సి**





